News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :160 | ఖమ్మం | శనివారం, జూలై 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# ధరణి అక్రమాలపై 'సిట్' దర్యాప్తు

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- పంచాయతీల నిధులు ఇక నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకే..
- పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తికి పెద్దపీట వేస్తూ పంచాయతీరాజ్ చట్ట సవరణ
- ధరణి అక్రమ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు, జగిత్యాల డిగ్రీ కాలేజీ పోస్టుల భర్తీకి ఆమోదముద్ర
- దేవాదుల, పాలమూరు, సీతారామ, చిన్న కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాల పెంపు



2

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ధరణి ప్రారంభమైన నాటి నుంచి జరిగిన అన్ని లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించేందుకు కూడా ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలతో పాటు అక్రమ మ్యుటేషన్లపై ప్రత్యేకంగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

- హైదరాబాద్, జూలై 17

## దేవాదాయ శాఖలో 191 మందికి ఉద్యోగాలు

- తెలంగాణ చరిత్రలో తొలిసారి భారీ స్థాయిలో మతపరమైన నియామకాలు
- రవీంద్రభారతిలో నియామక పత్రాలు అందజేసిన మంత్రి కొండా సురేఖ



2




# ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

- 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం
- 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం
- 886 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,816 రకాల చికిత్సలకు ఉచిత సేవలు
- సచివాలయంలో పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి దామోదర రాజనర్సింహ



2

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలో అనారోగ్య భయాలను పోగొట్టి, వారికి కొండంత అండగా నిలిచేలా రూపొందించిన 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కలిసి ఈ నూతన పథకాన్ని ప్రారంభించి, ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఉద్యోగులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవుతున్న దుస్థితిని గమనించి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీకి తానే స్వయంగా ఛైర్మన్‌గా వ్యవహరించానని, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఈ పటిష్ట విధానాన్ని రూపొందించామని వివరించారు.

- హైదరాబాద్, జూలై 1)

# ఫిఫా కిక్కు!

నేడు, రేపు ఉదయం 3 గంటల వరకు బార్లు ఓపెన్

ఫుట్‌బాల్ అభిమానులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

2

- ఫిఫా కీలక మ్యాచ్‌ల నేపథ్యంలో అర్ధరాత్రి దాటినా మద్యం విక్రయాలకు అనుమతి
- హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోనే వెసులుబాటు





## బాలికపై లైంగిక దాడి

- బెదిరించి పలుమార్లు అత్యాచారం.. గర్భం దాల్చిన బాధితురాలు
- ఇద్దరు యువకులపై పోక్సో కేసు
- నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు

2

## 850 కిలోల నెయ్యి సీజ్

- రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల స్పెషల్ డ్రైవ్
- కమిషనర్ సంగీత సత్యనారాయణ వెల్లడి



3

రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ, విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఉక్కుపాదం మోపింది. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి ఇతర పదార్థాలు, కొవ్వులు కలుపుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా జూలై 14, 15 తేదీల్లో పోలీసుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కొన్ని లైసెన్స్ పొందిన సంస్థలు తయారు చేసిన నెయ్యిలో ఇతర కొవ్వులు కలిపినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించగా, మరికొన్ని సంస్థలు ఎలాంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండానే నెయ్యి తయారీ, విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు గుర్తించారు.



## నేడు బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ

3

సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

పోలీసుల నిరాకరణపై న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బీఆర్ఎస్

భారీగా తరలిరావాలని యువతకు పార్టీ పిలుపు

## ఆశ్రమంలో గంజాయి సాగు!

- టాస్క్‌ఫోర్స్ దాడిలో బండారం బట్టబయలు
- 25 గంజాయి మొక్కలు స్వాధీనం
- వికారాబాద్ జిల్లాలో కలకలం..

2




## భారత రైల్వేలో నూతన శకం



- పట్టాలెక్కిన తొలి హైడ్రోజన్ రైలు
- జింద్-సోనిపట్ మార్గంలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ

4

## భారీ ఉగ్రకుట్ర భగ్నం



4

- గుజరాత్‌లో ఐదుగురు జైషే మహమ్మద్ ఉగ్రవాదుల అరెస్టు
- ఉగ్ర నెట్‌వర్క్ ఏర్పాటు యత్నం.. బాంబు తయారీ కుట్ర వెలుగులోకి
- ఉపా చట్టం కింద కేసు నమోదు.. జులై 24 వరకు ఏటీఎస్ కస్టడీ

## 20 వరకు బతికి ఉంటా




- ఆరోగ్యం క్షీణిస్తున్న వేళ సోనమ్ వాంగ్‌చుక్ భావోద్వేగ వ్యాఖ్యలు
- 20వ రోజుకు చేరిన నిరాహార దీక్ష.. పార్లమెంట్ పాదయాత్రకు ప్రజలకు పిలుపు

4



# తెల్లవారుజాము వరకు కిక్కు!

**నేడు, రేపు ఉదయం 3 గంటల వరకు బార్లు ఓపెన్**

**ఫుట్‌బాల్ అభిమానులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్**

**ఫిఫా కీలక మ్యాచ్‌ల నేపథ్యంలో అర్ధరాత్రి దాటినా మద్యం విక్రయాలకు అనుమతి**

**హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోనే..**

**హైదరాబాద్, జూలై 17:** ఫిఫా ప్రపంచకప్ కీలక మ్యాచ్‌లను వీక్షించనున్న ఫుట్‌బాల్ అభిమానులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే మ్యాచ్‌ల సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, పర్యాటక బార్లు, మైక్రోబ్రూవరీల పనివేళలను పొడిగిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం జూలై 18, 19 తేదీల్లో బార్లు తెల్లవారుజామున 4.30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే జూలై 19న జరిగే ఫైనల్ మ్యాచ్ వీక్షణ కోసం జూలై 19--20 మధ్య రాత్రి 3 గంటల వరకు మద్యం విక్రయాలు కొనసాగించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేశారు. ఫిఫా ప్రపంచకప్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మూడో స్థానం కోసం జూలై 18న జరిగే మ్యాచ్, టైటిల్ పోరు కోసం జూలై 19న జరిగే ఫైనల్‌ను పెద్ద సంఖ్యలో అభిమానులు వీక్షించే అవకాశం ఉండటంతో ఈ వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ ఆమోదం అనంతరం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సడలింపు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని అనుమతి పొందిన సంస్థలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు.

# బాలికపై లైంగిక దాడి

**బెదిరించి పలుమార్లు అత్యాచారం.. గర్భం దాల్చిన బాధితురాలు**

**ఇద్దరు యువకులపై పోక్సో కేసు నమోదు**

**నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు**

**నల్లగొండ, జూలై 17:** నల్లగొండ జిల్లాలో ఓ బాలికపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికను బెదిరిస్తూ పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపణలు రావడంతో ఆమె గర్భం దాల్చింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, అనుముల మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను మొదట ఒక యువకుడు మాయమాటలతో నమ్మించి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఈ విషయం తెలిసిన మరో యువకుడు, బయటకు చెబుతానని బెదిరిస్తూ ఆమెపై లైంగిక దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత బాలిక గర్భం దాల్చడంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. తల్లిదండ్రులు ఆరా తీయగా జరిగిన విషయాన్ని బాలిక వెల్లడించింది. వెంటనే వారు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు నిందితులపై పోక్సో చట్టంతో పాటు సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసిన పోలీసులు బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాలికలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆశ్రమంలో గంజాయి సాగు!

**టాస్క్‌ఫోర్స్ దాడిలో స్వామీజీ బండారం బట్టబయలు**

**25 గంజాయి మొక్కలు, ఎండు గంజాయి స్వాధీనం**

**వికారాబాద్ జిల్లాలో కలకలం.. కేసు నమోదు చేసి దర్యాప్తు**



**వికారాబాద్, జూలై 17:** ఆధ్యాత్మిక ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు చేస్తున్న ఘటన వికారాబాద్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. యాలాల మండలం గోవిందరావుపేట శివారులోని ఓ ఆశ్రమంలో గంజాయి సాగు జరుగుతోందన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి భారీగా గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్ పాషా బృందం ఆశ్రమంపై నిఘా ఉంచి శుక్రవారం దాడులు నిర్వహించింది. తనిఖీల్లో ఆశ్రమ ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు. మొత్తం 25 గంజాయి మొక్కలతో పాటు గణనీయమైన పరిమాణంలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆశ్రమ నిర్వాహకుడితో పాటు గంజాయి సాగు వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టౌన్ సీఐ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమంలో గంజాయి సాగు బయటపడటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

- 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం
- 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం
- 886 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,816 రకాల చికిత్సలకు ఉచిత సేవలు
- సచివాలయంలో పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి దామోదర రాజనర్సింహ




**హైదరాబాద్, జూలై 17:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సమగ్ర ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను ప్రారంభించింది. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు వైద్య ఖర్చుల కోసం అప్పులపాలయ్యే పరిస్థితిని తొలగించి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 886 నెట్‌వర్క్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) ప్యాకేజీ రేట్ల ప్రకారం 1,816 రకాల వైద్య, శస్త్రచికిత్సలకు పూర్తిస్థాయి నగదు రహిత చికిత్స అందించనున్నట్లు వివరించారు. పథకం అమలు పారదర్శకంగా ఉండేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు భట్టి తెలిపారు. ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకే ఈ పథకాన్ని రూపొందించామని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన భట్టి, అప్పట్లో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10 వేల కోట్ల బిల్లులను తమ ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందన్నారు. నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున బిల్లులు విడుదల చేస్తున్నామని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్వయంగా సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని భట్టి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి 1.06 కోట్ల కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అదే స్థాయిలో ఉద్యోగులు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భట్టి పిలుపునిచ్చారు. రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తూ, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్ హర్ మహేష్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాలపై సిట్

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- పంచాయతీల సొంత ఆదాయం ఇక నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే
- బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ మార్పు.. ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపు
- దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల వ్యయాల పెంపునకు ఆమోదం



**హైదరాబాద్, జూలై 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ధరణి అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు నుంచి గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తి వరకు పలు అంశాలపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ధరణి ప్రారంభమైన నాటి నుంచి జరిగిన అన్ని లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించేందుకు కూడా ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలతో పాటు అక్రమ మ్యుటేషన్లపై ప్రత్యేకంగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 70(3) సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటి వరకు ట్రెజరీలో జమ చేయాల్సిన గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ఇకపై నేరుగా ఆయా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సవరణను అమల్లోకి తీసుకురావడానికి త్వరలో ఆర్డినెన్స్ జారీ చేయనుంది. జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రయాణికులకు మరింత ప్రయోజనం చేకూరేలా బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌లో మార్పులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అదేవిధంగా దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి, సీతారామ సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాల పెంపునకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రంలో పరిపాలన సంస్కరణలు, గ్రామీణాభివృద్ధి, భూ పరిపాలనలో పారదర్శకత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది.

# దేవాదాయ శాఖలో 191 మందికి ఉద్యోగాలు

- తెలంగాణ చరిత్రలో తొలిసారి భారీ స్థాయిలో మతపరమైన నియామకాలు
- రవీంద్రభారతిలో నియామక పత్రాలు అందజేసిన మంత్రి కొండా సురేఖ
- అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులతో పాటు పలు విభాగాల్లో భర్తీ
- 'దేవాలయ సేవ ఉద్యోగం కాదు.. భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యత'

**హైదరాబాద్, జూలై 17:** తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే ఘట్టానికి శుక్రవారం నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దేవాదాయ శాఖలో 191 మతపరమైన పోస్టులను భర్తీ చేస్తూ ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వయంగా ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 47 ప్రధాన దేవాలయాల్లో అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాహనపూజ పురోహితులు, సహాయ వంటవారు, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాల్లో మొత్తం 191 మందిని నియమించడం దేవాదాయ శాఖ చరిత్రలో కొత్త అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేవాలయ ఉద్యోగం కేవలం ఉపాధి కాదని, భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యతగా ప్రతి ఉద్యోగి భావించాలని సూచించారు. "భక్తసేవే భగవత్సేవ" అనే భావనతో విధులు నిర్వహిస్తేనే ఆలయాల వైభవం మరింత పెరుగుతుందని అన్నారు. దేవాదాయ శాఖ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టడం దైవానుగ్రహంగా భావిస్తున్నానని, శాఖ అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. దేవాలయాల్లో నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, 'అర్చకులు మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్' ద్వారా మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. త్వరలో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాల నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. పనితీరు ఆధారంగా దేవాలయాల అన్ని విభాగాల ఉద్యోగులకు అవార్డులు కూడా అందజేస్తామని ప్రకటించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు. నియామక పత్రాలు అందుకున్న పలువురు ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశం లభించడంతో భావోద్వేగానికి లోనయ్యారు. దేవుని సన్నిధిలో సేవ చేసే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, ఆర్జేసీ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ రక్షణ సేన పార్టీ స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ గా చిలుక ప్రవీణ్ నియామకం .



సి కె న్యూస్ జూలై 17 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.తెలంగాణ రక్షణ సేనపార్టీ అధ్యక్షురాలు గురువారం కల్వకుంట్ల కవితను చిలుక ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ రక్షణ సేన గెలుచుకోబోయే మొదటి స్థానం స్టేషన్ ఘనపూర్ అని కడియం ను తన స్వస్థలం పాలకుర్తికి తరిమికొట్టుతామని చెప్పారు.  పాంచజన్యం తమ పార్టీని అధికారంలోకి తీసుకురాబోతొందన్నారు. 23నియోజకవర్గాలకు ఇంచార్జ్ లని నియమిస్తే 12 నియోజకవర్గాలకు బీసీలను ఇంచార్జ్ లుగా నియమించిన ఘనత కవితకే దక్కుతుందన్నారు. బీసీ వాదం పట్ల తెలంగాణ రక్షణ సేన పార్టీకి ఉన్న కమిట్ మెంట్ కు ఇది నిదర్శనమని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ సమస్యలపై పోరుబాట కార్యక్రమం చేపడతానానని చిలుక ప్రవీణ్ పేర్కొన్నారు

## నీటి సంరక్షణే భవిష్యత్‌కు భరోసా..

- మధిరలో భారీ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం
- భారత ప్రభుత్వం చేపట్టిన
- “జల్ సంచయ్ జన్ భగీధరీవాన నీటినిఒడిసిపట్టండి

సి కె న్యూస్  ఈ కార్యక్రమంలో భాగంగా  ఈరోజు  మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో నీటి పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతిజ్ఞ కార్యక్రమం, అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. మధిర మున్సిపల్ కమిషనర్ కే సామ్యూల్ పాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో నీటి వృథాను నివారించడం, వర్షపు నీటిని సంరక్షించడం, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ సిబ్బంది, ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్) తదితరులు పాల్గొన్నారు. అధికారులు ప్రజలు నీటిని పొదుపుగా వినియోగిస్తూ జల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్య లే పరామవదిగా...



సి కె న్యూస్ :ఈరోజు గంగపూర్ గ్రామానికి విచ్చేసిన గౌరవ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్శి గారికి బజార్ హత్నూర్ సర్పంచ్ సాయన్న గారి ఆధ్వర్యంలో స్థానిక ౹ాౕఎజ లో వైద్యులు లేక 31 గ్రామ పంచాయతీ లకు వున్నా ఒకే ఒక్క౹ాౕఎజ లో 4 గురు వైద్యు లకు ఒక్కరు కూడా లేక పోవడం వలన ఆదివాసి గిరిజన నిరుపేద కుటుంబ లకు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని బజార్ హత్నూర్ గ్రామ సర్పంచ్ సాయన్న గారు కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారు 2 రోజులలో డాక్టర్ లను నియమిస్తా మని పేర్కొన్నారు

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పనులు వేగవంతం

- పూర్తికానున్న నూతన వివో భవనములు



సి కె న్యూస్ :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుండం , తిమ్మాపూర్, ఆదిలక్ష్మి పురం గ్రామాలకు చెందిన నూతన వివో భవనములు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ క్లస్టర్ ఇన్చార్జి వారి ఆధ్వర్యంలో పనులు వేగవంతం పూర్తికానున్న నూతన వివో మూడు గ్రామాల నూతన భవనములు

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గట్టి కొమ్మక్క రామస్వామి
వార్డు సభ్యులు పి సాంబయ్య ఎల్ రాజు వి సోమయ్య వెంకన్న మధావులు గట్టి బాబు టి శ్రీను బి నరేష్ లు పాల్గొన్నారు

## భూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పంటల మార్పిడి చేపట్టాలి.
- ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 17, జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించి సారేకల్లు గ్రామంలో భూ రీ-సర్వే పనులను పరిశీలించారు. అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌నీనో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సులో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు, ప్రీ-ప్రైమరీ ప్రవేశాలపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.
ముందుగా సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులను పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ధారించబడటంతో పాటు భూ రికార్డులు నవీకరించబడతాయని తెలిపారు. దీనివల్ల భూ వివాదాల పరిష్కారానికి దోహదపడటంతో పాటు భూ యజమానులకు పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని అన్నారు . సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వే నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని సూచించారు. అధికారులు సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 28 సర్వే నంబర్లలో 84 ఎకరాల మేర భూ రీ-సర్వే కొనసాగుతోందని, రెండు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్‌కు వివరించారు.
అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గడంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు, కంది, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని, పంటల వైవిధ్యీకరణ, నీటి పొదుపు, శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎల్‌నీనో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.
అనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి, ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఐదో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్‌లో మాట్లాడించి వారి భాషా నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రీ-ప్రైమరీ తరగతి గదిని పరిశీలించిన కలెక్టర్, ఆ విభాగంలో 20 మంది విద్యార్థులు ఉండాల్సిన లక్ష్యానికి గాను ప్రస్తుతం 14 మంది మాత్రమే చేరినట్లు గుర్తించారు. మిగిలిన విద్యార్థుల చేరికల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, రెండు రోజుల్లో ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.  ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు, బోధన నాణ్యత, అభ్యాస ఫలితాల మెరుగుదలకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ ధారాప్రసాద్, కోడిపుంజుల వాగు గ్రామ సర్పంచ్ మహేశ్వరి, సర్వే అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, రైతులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సి కె న్యూస్ :తెలంగాణ రక్షణ సేన (౧=ూ)పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా శ్రీ రాథోడ్ బాపురావు గారు నియమితులైన సందర్భంగా, ఈరోజు హైదరాబాద్‌లోని నందినగర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో  స్టేట్ ౧=ూ పార్టీ అధ్యక్షురాలు అధినేత్రి కల్వకుంట్ల కవితక్క గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పార్టీ పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేస్తూ, బోథ్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీ రాథోడ్ బాపురావు గారు పేర్కొన్నారు.



## జాబ్ ఫ్రాడ్ కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్




ఆదిలాబాద్ జిల్లా. సి కె న్యూస్ :
ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి వద్ద రూ.5.30 లక్షలు వసూలు చేసి మోసం
గత సంవత్సరం ముగ్గురు మధ్యవర్తులను రిమాండ్ చేయగా, ఈరోజు ప్రధాన నిందితుడిని అరెస్ట్
ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగాలంటూ, గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నకిలీ నియామక పత్రాలు సృష్టించిన నిందితుడు
నకిలీ నియామక పత్రాలు, సెల్ ఫోన్ స్వాధీనం.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి
అరెస్టు చేయబడిన నిందితుడు.
-4: మహ్మద్ బాబర్, గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్, తీగలగుట్టపల్లి, కరీంనగర్. (ప్రధాన నిందితుడు -- అరెస్ట్)
ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన జాబ్ ఫ్రాడ్ కేసులో ప్రధాన నిందితుడు ూ-4 మహ్మద్ బాబర్ను అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.
2025 అక్టోబర్ 14న ఆదిలాబాద్ పట్టణానికి చెందిన నుగురు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ (స్కిల్ అసిస్టెంట్) ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి, ఒకే కుటుంబానికి చెందిన నుగురు రవి, నర్సమ్మ, పృథ్వీల నుంచి మొత్తం రూ.5.30 లక్షలు నగదు, ఫోన్‌పే ద్వారా వసూలు చేసి, అనంతరం గ్లోబల్ ఫౌండేషన్ పేరుతో నకిలీ నియామక ఉత్తర్వులు అందజేసి మోసం చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.
దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో జూలై 16న విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రధాన నిందితుడు ూ-4 మహ్మద్ బాబర్, గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్, కరీంనగర్ నివాసిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లేని గ్లోబల్ ఫౌండేషన్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నట్లు, ఈ మోసానికి ూ-1 పల్లికొండ కార్తీక్ (నిర్మల్), ూ-2 రాహులపెంట సతీష్ (సూర్యాపేట), ూ-3 వడేకర్ నవీన్ కుమార్ (భైంసా)లిలను మధ్యవర్తులుగా ఉపయోగించి అమాయక నిరుద్యోగులను గుర్తించి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. వసూలు చేసిన డబ్బులో మధ్యవర్తులకు కమీషన్ ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని తానే తీసుకున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.
నిందితుడి వద్ద నుంచి బాధితులకు ఇచ్చిన నకిలీ నియామక ఉత్తర్వుల ప్రతులు, ఒక రియల్‌మీ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.
ఈ కేసులో ూ-1 పల్లికొండ కార్తీక్, ూ-2 రాహులపెంట సతీష్, ూ-3 వడేకర్ నవీన్ కుమార్లను గతంలోనే అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు, తాజాగా ూ-4 మహ్మద్ బాబర్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.
ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను నమ్మవద్దని, ఉద్యోగాల పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ ప్రజలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రణయ్ కుమార్, విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి బీఎస్పీలో చేరిన కాశయ్య



జూలై (17) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. నియోజకవర్గ బీఎస్పీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకంలి
నారాయణఖేడ్: బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాశయ్య జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్ చేతుల మీదుగా బహుజన్ సమాజ్ పార్టీ  లో చేరారు. ఈ సందర్భంగా ఆయనను నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు.
ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ, మహనీయులైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, కాన్షీరాం ఆశయ సాధన కోసం నిరంతరం ప్రజల మధ్య పనిచేస్తూ, బహుజనుల రాజ్యాధికార స్థాపన కోసం అంకితభావంతో పోరాటం చేస్తానని తెలిపారు.
తనపై నమ్మకం ఉంచి నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం తో పాటు  పార్టీ జిల్లా నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామాన బీఎస్పీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మరింత మంది యువతను మరియు బహుజనులను పార్టీలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భోర్గి భీమన్న  జిల్లా సెక్రెటరీ అశోక్ కార్యవర్గ సభ్యులు కృష్ణ సెక్రటరీ సాయిలు నిజాంపేట్ మండల అధ్యక్షులు యోహాన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి.

**వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 17, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకొని వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు.
శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతుల తో పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేపట్టాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని రైతులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ), వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి భూముల సర్వే

## గ్రామీణ సమస్యలు త్వరితగతిన పరిష్కారం:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ జిల్లా. సి కె న్యూస్ :** భూ సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం బజార్‌హత్నూర్ మండలం గంగాపూర్ గ్రామంలో భూభారతి భూముల సర్వే పై నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డెడ్రా, మాన్కపూర్ గ్రామాల్లో పర్యటించారు.



ముందుగా గంగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కలెక్టర్ పూజలు నిర్వహించి, ఈ సందర్భంగా గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో 1934లో జరిగిన సర్వే తర్వాత, మళ్లీ ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో కూడిన మెషీన్ల ద్వారా భూభారతి రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 509 గ్రామాలకు గాను, ప్రస్తుతం మొదటి విడతగా 70 గ్రామాలలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో నక్ష, రికార్డులు లేని నాన్-కాడస్ట్రల్ గ్రామాలలో మూడు నాలుగు నెలల క్రితమే ఈ సర్వేను ప్రారంభించామని వెల్లడించారు. ఈ రీ-సర్వే ద్వారా గ్రామ సరిహద్దులను నిర్ణయించిన అనంతరం, అగ్రికల్చర్, నాన్-అగ్రికల్చర్ భూములను సర్వే చేసి డిజిటలైజ్ చేస్తామని, దీని ఆధారంగా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తరహాలోనే భూములకు 'భూదార్ కార్డ్' అందజేస్తామని స్పష్టం చేశారు. దీనివల్ల భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్లు, కొనుగోళ్లు, అమ్మకాలు పారదర్శకంగా జరుగుతాయని, కుటుంబ సభ్యుల మధ్య గానీ, ఇతరుల మధ్య గానీ వచ్చే భూ పంచాయితీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలో, ముఖ్యంగా బజార్‌హత్నూర్ మండలంలో వర్షపాతం చాలా తక్కువగా నమోదవుతోందని, సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. భూమిలో తేమను నిలిపి ఉంచడానికి మల్చింగ్ పద్ధతిని ఉపయోగించాలని, పంటతో పాటు పెరిగే కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, 2% ఫోలియర్ స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఒకవేళ వర్షాలు పూర్తిగా లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా కందులు, పెసర్లు, మినుములు వంటి ఇతర తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని, సాగునీటి సదుపాయం లేని రైతులు పంట మార్పిడి చేసుకోవాలని ఉద్ఘాటించారు గ్రామాభివృద్ధిలో భాగంగా వి.బి.జి.రాంజీ స్కీమ్ కింద గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన శాంక్షన్లు ఇచ్చి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. భూ సర్వే సమయంలో రికార్డుల నమోదు కోసం అధికారులు నోటీసులు ఇచ్చినప్పుడు, రైతులు తమ క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులకు సహకరించాలని కోరారు.

మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్ ఎల్నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ ఉన్నందున పంటల సాగు లో పాటించాల్సిన పద్ధతులను, యూరియా బుకింగ్ విధానంపై రైతులకు వివరించారు.

డెడ్రా, మాన్కాపూర్ పర్యటన

మండల పరిధిలోని డెడ్రా, మంకపూర్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి, స్థానిక సమస్యలపై సమీక్షించారు. అటవీ శాఖ అనుమతులు వచ్చినందున ఐటీడీఏ ద్వారా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభిస్తామని, 'వీబీజీ రాంజీ' పథకం కింద సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల విడుతలలో మంకపూర్ గ్రామంలోని గుడిసె నివాసితులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

రైతుల సాగునీటి అవసరాల కోసం బోరు, బావి సౌకర్యం ఉన్న వారికి అటవీ శాఖ అనుమతులతో త్రీ-ఫేజ్ విద్యుత్ అందిస్తామన్నారు. రైతులు గ్రూప్‌గా ఏర్పడి రూ. 9,150 చెల్లిస్తే, కిలోమీటర్ పరిధి వరకు 20 స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి, గురుకుల ప్రవేశ పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు

అనంతరం మాన్కాపూర్ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల బోధన కొరకు స్మార్ట్ టివిని ఎడి ప్రభాకర్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యా పట్ల తన అంకితభావాన్ని చాటుకున్న ఎడి నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

ఈ గ్రామసభ, పర్యటనలలో భూ సర్వే శాఖ ఏడి ప్రభాకర్, తహసీల్దార్ శ్యామ్ సుందర్, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్, సర్పంచ్లు సుభాష్, విజయ, అనిల్, ఏవో సౌద్, ఏఈఓ ప్రవీణ్, ఉపాధ్యాయుడు దేవ్ రావ్, స్థానిక రైతులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తమ ఓటర్ ఎన్నుమారేషన్ ఫార్మ్ ను దీూా లకు అందజేసిన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు శ్యామల హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో ఎన్నికల సంఘం 20 ఏళ్ల తర్వాత నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ూ.×.=) కార్యక్రమంలో భాగంగా తమ ఓటర్ ఎన్నుమారేషన్ ఫార్మ్ ను పూర్తి గా నిప్పి,దీూా లకు అందజేశారు....

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

ూ.×.= ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యాలని బిఎల్ఓ లకు బాసు హనుమంతు నాయుడు సూచించారు..ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, తమ ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను సక్రమంగా నమోదు చేసి, సంబంధిత బీఎల్ఓ/ఎన్నికల అధికారులకు వీలైనంత త్వరగా అందజేయాలని కోరారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు అమూల్యమైనదని,ఓటరు జాబితాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను బాధ్యతగా పూర్తి చేయాలని దీ=ూ పార్టీ దీూా లకు విజ్ఞప్తి చేశారు...

# రైతులకు నీళ్లివ్వడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

పంటల వేసుకునేందుకు సాగునీరు నీ వెంటనే విడుదల చేయాలి....

ర్యాలంపాడు,గుడ్డెందొడ్డి, రిజర్వాయర్ల కాలువలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిలి

బాసు హనుమంతు నాయుడు

కాలువలో చెట్లు ను తొలగించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని బాసు హనుమంతు నాయుడు అన్నారు.....ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పలు గ్రామంలో గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు రిజర్వాయర్ ల కింద ఉన్న కాలువలను పార్టీ నాయకులు,రైతులతో కలిసి బాసు హనుమంతు నాయుడు గారు పరిశీలించారు.... అనంతరం,గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు రిజర్వాయర్ ని సందర్శించి, ప్రస్తుతం రిజర్వాయర్లో నీటి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.... జూరాల రైట్ మెయిన్ కెనాల్ ను సందర్శించిన ఆయన,పూర్తిగా డ్యామేజ్ ఆయనది, దానిని తొందరలో మరమ్మత్తులు చేయాలని సూచించారు....

అదే విధంగా,?మహిళ కూలీలను కలిసినా బాసు హనుమంతు నాయుడు గ,మళ్లీ కెసిఆర్ గారి ప్రభుత్వమే రావాలని వారు నినాదాలు చేశారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

గుడ్డెందొడ్డి రిజర్వాయర్లో 1 టీఎంసీ సామర్థ్యం నీళ్లు ఉన్న,రైతులు పంట పొలాల వేసుకునేందుకు కాలువలకు నీళ్లు ఇవ్వలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు.... కనీసం కాలువల్లో చెట్లను(జమ్ము) ను తొలగించలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నాదని ఆరోపించారు...

నీళ్లు ఇవ్వాలని అడిగితే కేటీఆర్, హరీష్ రావు కోసి రక్తం పంటలకు చల్లితే పండుతాయని ముఖ్యమంత్రి అనడం ఎంతవరకు సముచితమని ప్రశ్నించారు...?ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు....రైతులను,ప్రజాస్వామ్యాన్ని అవనమానించేలా ఉన్నాయన్నారు....

బీఆర్ఎస్ పాలనలో రైతులకు రెండు పంటలకు సాగునీటిని అందించిన ఘనత కెసిఆర్ గారిదే అని అన్నారు. 24 గంటల విద్యుత్,పెట్టుబడి సాయం, రైతుబీమా వంటి పథకాలు ఎన్నో అందించారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క స్కీం కూడా అమలు చేయలేదని విమర్శించారు....

పంటలు వేసుకునేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎప్పటికప్పుడు నీళ్లిచ్చి,పంటలను కాపాడామని గుర్తు చేశారు....

వెంటనే అధికారులు స్పందించి రైతులకు పంటలు వేసుకునేందుకు కాల్వలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు....

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లాపాడు ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్,సీ.కే. రంగన్న,చిన్నపాడు ఆంజనేయులు,ధర్మ రావు,బీచుపల్లి,లాలప్ప,మంత్ర నాయక్,మోనేష్ మారోజు,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,కావాలి గోపి,గోవిందు,రాము,రజిని బాబు, నరసింహులు,సుభాష్ రంగారెడ్డి, వెంకటేష్,రమేష్,మాలిక్, ప్రవీణ్, కృష్ణ,మోహన్,భీమేష్,ఆంజనేయులు, నాగేష్,ఈరన్న,తిమ్మప్ప,రాముడు, మల్లికార్జున్,మహేందర్,నరేష్,హరికృష్ణ, వీరేష్,జయన్న, వెంకటప్ప, శివ,నాగరాజు,కళ్యాణ్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......

# జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమిద్దాం..

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్.



**పాలకుర్తి/తొర్రూరు(సి కే న్యూస్ ) :** పెరుమాండ్ల జగన్నాథం గారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం రోజు గుర్తురు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం గారి 45వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ తొరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన సభ జరిగింది. ముందుగా గ్రామ సీనియర్ నాయకులు ఉమ్మగాని యాకయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో జగన్నాథం ను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా లో సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాతలలో జగన్నాథంది ప్రముఖ పాత్రని వారు కొనియాడారు. ఆ రోజుల్లోనే జీతగాండ్లకు జీతాలు పెరగాలని, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి జీతాలు పెంచిన ఘనత జగన్నాథందని వారు అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, అప్పుడున్న కలెక్టర్ కాకి మాధవరావు తో మాట్లాడి కలిగిత కార్మికులకు సొసైటీలు ఏర్పాటు చేయించి, వారికి రుణాలు వచ్చేలా, తాటి చెట్టు పై హక్కు కలిగిన పోరాటం చేసి సాధించిన నాయకుడు జగన్నాథం అనివారన్నారు. నిత్యం పేదల కోసం పరితపించే వ్యక్తిత్వం జగన్నాథం ఉందని ఇది ఓరవలేని కాంగ్రెస్, రాడికల్ గుండాలు జగన్నాథం గారిని హత్య చేశారని, జగన్నాథం మరణం ఈ ప్రాంతంలో వాపక్ష ఉద్యమానికి తీరని లోటు అని వారు ఈసందర్భంగా అన్నారు. జగన్నాథం మరణించి 45 సంవత్సరాలైనా కూడా వారు పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేమని వారి ఆశయ సాధన కోసం ఎల్లవేళల కృషి చేస్తామని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడిని మరింత పేదోడిని చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి తప్ప, పేదోడికి కష్టాలు తీర్చే ప్రభుత్వాలు కాదని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, పెట్టుబడిదారుల వైపు కాకుండా, పేదల పక్షం ఆలోచించి, ప్రభుత్వ నిర్ణయాలు చేయాలని, ప్రభుత్వ నిర్ణయాలలో మార్పులు మారకకపోతే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జగన్నాథం కన్న కలల కోసం ప్రజలందరూ ఎదురు తిరగాల్సిన అవసరం ఉందని వారి సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, దోనకా దుర్గయ్య బోర స్వామి, బొల్లం మమత, వెంకట్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, కౌసర్ల లక్ష్మయ్య, కోటగిరి సంతోష్, కొండ రాము, తిమిడి రవి, రాధా, భాగ్య, సమీనా, శ్రీలత, వరలక్ష్మి, చెన్నమ్మ, వారి కుటుంబ సభ్యులు పెరుమాండ్ల మధుబాబు, సరోజన, లెనిన్ బాబు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు.

# గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

- ఆగస్టు 16 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఐటీడీఏ పీవో బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 17,** 2026--28 విద్యా సంవత్సరానికి భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాల (28వ బ్యాచ్)లో రెగ్యులర్ బీఈడీ కోర్సు ప్రవేశాల కోసం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాలకు చెందిన గిరిజన పట్టభద్రుల నుంచి నేరుగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణకు చెందిన ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల గిరిజన పట్టభద్రులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. డిగ్రీలో కనీసం 40 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, డిగ్రీలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు.

ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ ఎంఎస్ నెం.14 (12 ఏప్రిల్ 2021), జీఓ ఎంఎస్ నెం.53 (19 మే 2009) ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేపడతామని, ప్రభుత్వ నిబంధనల మేరకు మహిళలు, ప్రత్యేక కేటగిరీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారాలు ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాలతో పాటు ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటీడీఏ కార్యాలయాల్లో వీటిని పొందవచ్చని తెలిపారు.

పోస్టు ద్వారా దరఖాస్తు పొందాలనుకునే అభ్యర్థులు రూ.10 స్టాంపు అతికించిన స్వీయ చిరునామా కవర్‌ను ప్రిన్సిపాల్, గిరిజన బీఈడీ కళాశాల, భద్రాచలం చిరునామాకు పంపించాలని సూచించారు. ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, దరఖాస్తును సక్రమంగా నింపి ఆగస్టు 16లోగా సమర్పించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడతాయని హెచ్చరించారు.

మరిన్ని వివరాలకు 8247528404, 8247798370, 9912272959 నంబర్లను సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ గ్రామాన నిర్వహించాలి

## మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు అందరూ కలిసి గ్రామ గ్రామాన మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ




చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ అన్నారు తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించి 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ సాధించి తదనంతరం రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ రాష్ట్ర విద్యా విద్యుత్ శాఖ మంత్రిగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాతగా నిలిచిన జగదీశ్వర్ రెడ్డి సూర్యాపేట జిల్లాకు చిరువెలుగులు తెచ్చిన మహానీయుడు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఒక కుటుంబ పండుగ నిర్వహించాలని వారు అన్నారు

## SVS హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

**వైద్యసేవలను పరిశీలించిన :- మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి...**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో ఎస్వీ ఎస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేశారు..గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుత వాతావరణ మార్పుల్లో భాగంగా అనారోగ్యానికి గురవుతున్న కారణంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు..ఉచిత వైద్య సేవలను ధరూర్ మండలం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు..అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్యాల పై అవగాహన కల్పించే విధంగా ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు..ఏదైనా అనారోగ్యంతో బాధపడుతున్న అనారోగ్యం సంబంధించినటువంటి అనుమానాలు ఏర్పడినప్పుడు వైద్యుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ఆస్పత్రిలో వైద్య సేవలు స్వీకరించాలని గ్రామస్తులకు మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేష్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## లింర హోటల్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జూలై 17 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన లింర హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హోటల్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన,రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ వ్యాపార రంగంలో మంచి విజయం సాధించాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,కౌన్సిలర్ గౌస్ జానీ,మాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,లింగందాన సర్పంచ్ నాగిళ్ళ వెంకటేష్,మాజీ సర్పంచులు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,అజయ్ నాయక్,నాయకులు పర్వేస్,యువ నాయకులు శివ చారి,అన్వారీ రాజు సుధీర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ అనేది సామజ శ్రేయస్సు కోసం

- ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం సులోచనకు ఘన సత్కారం



**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి జులై 17:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో వచ్చిన ప్రజలకు, వైద్య పరంగా వచ్చిన రోగులకు మీరు అందించిన సేవలు ఎప్పటికి మరిచిపోలేనివని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా 16 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన సులోచన సరూర్ నగర్ ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆమెను ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. కొత్తూరు పట్టణవాసుల ఆరోగ్య సంరక్షణకు ఆమె నిరంతరంగా చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు ఏఎన్ఎం మెరుగైన సేవలు అందించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కర్రోళ్ల లక్ష్మయ్య,చిలకమర్తి నరసింహ,తీగపూర్ ఆంజనేయులు, అంగన్వాడి టీచర్ ఇందిర,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణాలకు స్థల పరిశీలన చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్:** మెదక్ జిల్లాలోని నూతన మండలాలలో తహసిల్దార్ కార్యాలయానికి, సబ్ రిజిస్టర్ కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి స్థలం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి గూగుల్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. నూతన మండలాలైన హవేలీ ఘనపూర్ ,నిజాంపేట, చిలిపిచేడు మండలాలకు తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూసేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు .

మెదక్ ,నర్సాపూర్, రామాయంపేట డివిజన్ పరిధిలో రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థల సేకరణను వేగవంతం చేసి , స్థల సేకరణ సంబంధిత ఫైళ్లను ఉన్నతాధికారులకు నివేదించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఆర్డీవోలు, రమాదేవి, రామకృష్ణ బవయ్య,తహసిల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఐటీడీఏ పీవో రాహుల్ చేస్తున్న కృషి అభినందనీయం.



**చింతూరు ఐటీడీఏ పీవో శుభం నక్వాడ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 17,** ఆదివాసి గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల ఆహార ఉత్పత్తులు బలోపేతం చేయడమే కాక వారికి ఆర్థికంగా చేయూత అందించడానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో భద్రగిరి మార్ట్ ప్రారంభించిన భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చింతూరు ఐటీడీఏ పీవో శుభం నక్వాడ్ అన్నారు.

శుక్రవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గిరిజన శిల్ప కళాకారుల ఎంపనల్ మెంట్ ( నమోదు- ఎంపిక) మేళాలో వివిధ ప్రాంతాల గిరిజన మహిళలు వెదురు బొమ్మలు, తేనె, చిరు ధాన్యాలు, వివిధ కళాకృతులకు సంబంధించిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఐటీడీఏ పిఓ భద్రాచలంలోని గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం తో వారి ఇబ్బందులను గమనించిన పిఓ గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, అలాగే ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, నిత్యవసర సరుకుల తో పాటు పచ్చళ్ళు, తృణ ధాన్యాలు నేరుగా భద్రగిరి మార్ట్ కు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను నేటి యువతరం తెలుసుకోవడానికి ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు మరియు గిరిజనుల ఇలవేల్పుల గోత్రాలు సేకరించి వారి కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు ఏవిధంగా ఉంటాయో తెలియజేయడం శుభ సూచకమని, గిరిజనుల కోసం మరియు గిరిజన సంక్షేమం కోసం పాటుపడుతున్న భద్రాచలం ఐటిడిఏ అధికారులు అందరికీ అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

ప్రస్తుతం చింతూరు ఐటీడీఏ లో ఏర్పాటు చేసిన గిరిజన శిల్పకారుల ఎంపానైన్మెంట్ మేళ యొక్క ముఖ్య ఉద్దేశం గిరిజన శిల్పకారులను గుర్తించి నమోదు చేసి వారికి మార్కెట్ అవకాశాలు కల్పించడం అదేవిధంగా ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన శిల్పకళాకారులు తమ హస్త కళా ఉత్పత్తులను వివిధ ప్రదర్శనలు ఎగ్జిబిషన్లో మరియు విక్రయ వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు అందించే అవకాశం పొందడానికి మరియు భద్రాచలం లోని భద్రగిరి మార్ట్ లో అమ్మకాలు జరిపి లబ్ధి పొందేలా ప్రయత్నిస్తామని అన్నారు.

అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశానుసారం చింతూరులో ఏర్పాటుచేసిన ఏం పనేల్మెంట్ మేళ గిరిజన ప్రజలగిరిజన మహిళలకు రైతులకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 70 ఎస్ఎస్సి గ్రూపు మహిళలు మరియు ఆదివాసి గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, వివిధ రకాల పచ్చళ్ళు, తృణధాన్యాలు, గిరిజన రైతుల నుండి సేకరిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు మరియు జిసిసి అటవీ ఉత్పత్తులతో పాటు అడవులలో నివసించే ఆదివాసి గిరిజన మహిళలు, రైతులు, ఎస్ సి హెచ్ జి గ్రూప్ మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న వాస్తవాలను గమనించి వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి భద్రాచలంలో భద్రగిరి మార్ట్ నెలకొల్పి వారు తయారు చేసిన నిత్యవసర సరుకులను మధ్య దళారుల పాలు కాకుండా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ చింతూరు ఐటీడీఏ పీవో కు తెలిపారు.

అనంతరం ట్రైబల్ మ్యూజియంకి సంబంధించిన మెమొంటో మరియు భద్రగిరి మార్టిలో అమ్మకాలు జరుపుతున్న వివిధ రకాల నిత్యవసర సరుకుల సామాగ్రిని చింతూరు ఐటిడిఏ పిఓ కు అందించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐ టి డి ఎ పివిటిజి అధికారి గన్యా నాయక్, జిసిసి మేనేజర్ జయరాజ్ మరియు చింతూరు ఐటిడిఏ ఇతర విభాగాల అధికారులు, మేళాలో పాల్గొన్న గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ విజయ్ చందర్ రైస్ మిల్లును మూసేయించాలి



**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలంలోని రాయినిగూడెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిని 167 ను ఆనుకొని ఉన్న శ్రీ విజయ్ చందర్ రైస్ మిల్ వలన వచ్చే దుమ్ము ధూళి వరి పొట్టు కళ్లలో పడటం కారణంగా,వాహనాలపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతూ, క్షతగాత్రులై వికలాంగులు అవుచున్నందున అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఆ రైస్ మిల్ ను మూసేయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శుక్రవారం జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రైస్ మిల్లు నిర్మాణంలో సరియైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోగా చుట్టూ కనీసం రక్షణ గోడ కూడా కట్టలేదన్నారు. ఇప్పటికే రెండు, మూడు అత్యంత ప్రమాదాలు జరిగాయన్నారు. మిల్లుకు అమర్చిన ఇనుప రేకులపై ఎటువంటి రక్షణ గోడ కట్టకపోవడంతో అవి రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులపై పడి కాళ్ళు, చేతులు విరిగి గాయాల పాలై అదృష్టవషత్తు ప్రాణాలతో బయటపడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. అయినా ఈ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించాలనే సోయి లేకుండా ప్రవర్తించడం బాధాకరమన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నడుపుతున్న ఈ మిల్లుపై అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజల ప్రాణాల కంటే మిల్లు విలువైనదేమీ కాదని అందుకే అధికారులు స్పందించి వెంటనే రైస్ మిల్లును మూసేయించడంతో పాటు మిల్లు అనుమతులు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, గోధుమల ఈశ్వర చారి, పంగ సైదులు, షేక్ నబి సాహెబ్, సోమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టును రద్దు చేయించే బాధ్యత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్దే

- దంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సింది బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 17 :** సిద్ధాపూర్లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తుది నిర్ణయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్నగర్ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. సిద్ధాపూర్ దంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వమే కాబట్టి, దానిని వెంటనే రద్దు చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి, సంబంధిత శాఖలతో మాట్లాడి సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వం వద్ద తన పలుకుబడిని ఉపయోగించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును రద్దు చేయిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

షాద్నగర్ ప్రాంతం ఇప్పటికే పరిశ్రమల వల్ల పర్యావరణ కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి పచ్చని వ్యవసాయ భూముల మధ్య, జనావాసాలకు సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయం, భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్ధాపూర్ ఉద్యమం ఒక గ్రామానికి మాత్రమే పరిమితమైనది కాదని, మొత్తం షాద్నగర్ నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని ఆయన అన్నారు. అందువల్ల రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, యువత, మహిళలు ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఈ ప్రజా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో 641ను రద్దు చేసి సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కూడా మాట్లాడుతూ, సిద్ధాపూర్ ప్రజల ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఈ అంశంలో చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఐక్యతతోనే ఈ ఉద్యమం విజయవంతమవుతుందని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## యువతకు ఇచ్చిన హామీల అమలుకోసం బీఆర్ఎస్ పోరుబాట..

- యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు




**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 17 :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 'యూత్ డిక్లరేషన్' పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ చేపట్టిన యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు, రేపు సరూర్నగర్ స్టేడియంలో జరగనున్న యువ సంగ్రామ సదస్సుకు మద్దతుగా ఈ రోజు షాద్నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు, యువ కార్యకర్తలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, నియోజకవర్గంలోని యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రతిష్టాత్మక ఐఐటి ఖరగ్పూర్లో ప్రవేశం పొందిన ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్థిని



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హత్య తండాకు చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ కూతురు బాదావత్ మాన్విత, దేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటి ఖరగ్పూర్ లో బీటెక్ ప్రవేశం సాధించి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. బాదావత్ లక్ష్మణ్ నాయక్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన మాన్విత జేఈఈ అడ్వాన్స్డ్--2026లో ప్రతిభ కనబరిచి ఐఐటి ఖరగ్పూర్లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సీటు పొందింది. గ్రామీణ, గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం విశేషమని పలువురు అభినందించారు. మాన్విత విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు...



## 'బంగారం' ఇంటికొచ్చేసింది!

టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత, దర్శకురాలు నందినిరెడ్డి కాంబినేషన్‌లో వచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసిన చిత్రం 'మా ఇంటి బంగారం' ఇప్పుడు ఓటీటీ గడప తొక్కేసింది. చాలా గ్యాప్ తర్వాత సమంత లీడ్ రోల్‌లో వచ్చిన ఈ సినిమాకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఏకంగా రూ.100 కోట్ల వసూళ్లతో టాలీవుడ్ చరిత్రలోనే తొలి 100 కోట్ల ఫీమేల్ ఓరియెంటెడ్ చిత్రంగా సరికొత్త రికార్డు లిఖించింది. సమంతపై ప్రేక్షకుల్లో ఉన్న అభిమానానికి ఈ ఘనతే నిదర్శనమని చెప్పాలి.

థియేటర్లలో సాలిడ్ లాంగ్ రన్ కొనసాగించిన ఈ చిత్రం డిజిటల్ హక్కులను జియో హాట్‌స్టార్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. తాజాగా నేటినుంచి ఈ సినిమా తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారికి ఇది గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి. సంతోష్ నారాయణన్ సంగీతం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచింది. నటిగానే కాకుండా నిర్మాతగానూ వ్యవహరించిన సమంతకు ఈ విజయం కెరీర్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టింది. ఫీమేల్ ఓరియెంటెడ్ చిత్రాలకు మార్కెట్ లేదన్న వాదనలను తుడిచిపెడుతూ వచ్చిన ఈ బ్లాక్‌బస్టర్, ఇక ఓటీటీలో ఎంతమేర కొత్త ఆడియెన్స్‌ను చేరుకుంటుందో చూడాలి.

## హాట్ స్టార్!




## 'జైలర్ 2'కు కోట్ల కోట!

సూపర్‌స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' తెలుగు థియేట్రికల్ రైట్స్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2023లో వచ్చిన 'జైలర్' తెలుగు రాష్ట్రాల్లో సృష్టించిన సంచలనం అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లతో రజనీ స్టామినాను మరోసారి నిరూపించిన ఆ చిత్రం ఇచ్చిన ధీమాతో, సీక్వెల్ తెలుగు హక్కుల కోసం నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ భారీ మొత్తాన్ని డిమాండ్ చేస్తోంది. తెలుగు థియేట్రికల్ రైట్స్‌కు మేకర్స్ ఏకంగా రూ.60 కోట్లు కోట్ చేస్తున్నారని సమాచారం. డబ్బింగ్ చిత్రాల చరిత్రలో తెలుగు మార్కెట్‌లో ఇది అత్యధిక కోట్‌లలో ఒకటిగా నిలవగా, ఈ భారీ ధర కారణంగానే డీల్ ఇంకా క్లోజ్ కాలేదని తెలుస్తోంది. గతంలో 'జైలర్'ను ఏషియన్ సునీల్, దిల్ రాజు, సురేష్ బాబు కమిషన్ ప్రాతిపదికన విడుదల చేయగా, ఈసారి కూడా అదే తరహా డీల్ జరిగే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో షూటింగ్ మొత్తం పూర్తి చేసుకున్న ఈ చిత్రం, దసరా కానుకగా 2026 అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది.




## 'జగన్నాథు'డికి సుప్రీం క్లియరెన్స్



పూరి జగన్నాథుడి కథ ఆధారంగా రూపొందిన యానిమేషన్ చిత్రం 'మహాప్రభు జగన్నాథ్' విడుదలకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న రథయాత్ర పూర్తయిన తర్వాతే.. అంటే జులై 28న గానీ, ఆ తర్వాత గానీ సినిమాను థియేటర్లలో ప్రదర్శించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సినిమా విడుదల వల్ల భక్తులకు దేవుడిపై ఉన్న భక్తిశ్రద్ధలు ఏమాత్రం తగ్గిపోవని కోర్టు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే 'యూ' సర్టిఫికెట్ ఇచ్చిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు పేర్కొంది. అసలు వివాదం ఏమిటంటే – చిన్నారులను ఆకట్టుకునేలా రూపొందిన ఈ యానిమేషన్ చిత్రంలో పురాణాల్లో లేని కొన్ని సన్నివేశాలు ఉన్నాయని, అవి జగన్నాథ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై స్పందించిన హైకోర్టు, విడుదలకు ఒక్క రోజు ముందు.. జులై 16న దేశవ్యాప్త ప్రదర్శనలపై స్టే విధించింది. కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టామని, 300కు పైగా థియేటర్లు బుక్ అయ్యాయని, ఆఖరి నిమిషంలో వచ్చిన నిషేధంతో భారీ నష్టం తప్పదని నిర్మాతలు సుప్రీంకోర్టు తలుపు తట్టారు. తాజా తీర్పుపై చిత్రబృందం హర్షం వ్యక్తం చేసింది. ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ చిత్రాన్ని రూపొందించామని, జులై 28న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని ప్రకటించింది.

## క్రిస్మస్‌కు 'సింహ'గర్జన?



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఎన్బీకే111'పై అంచనాలు రోజు రోజుకూ ఆకాశాన్నంటుతున్నాయి. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్‌కు లభించిన అఖండ స్పందనతో సినిమాపై భారీ హైప్ ఏర్పడింది. బాలయ్య స్టైలిష్ మాస్ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల్లో జోష్ నింపింది. "నో మోర్ విం టేజ్, ఓన్లీ న్యూ ఏజ్" అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన గ్లింప్స్, గత మాస్ చిత్రాలకు భిన్నంగా బాలయ్యను సరికొత్త మోడ్రన్, హై-స్టేక్స్ స్టైల్‌లో చూపించింది. ఇక ఇప్పుడు రిలీజ్ డేట్ చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలచేయాలని చిత్రబృందం భావిస్తోంది. వాస్తవానికి డిసెంబర్ తొలి వారంలోనే రిలీజ్ చేయాలనే ఆలోచన ఉన్నా, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ' డిసెంబర్ 3న వస్తుందని అధికారికంగా ప్రకటించడంతో మేకర్స్ వ్యూహం మార్చుకున్నట్లు టాక్. ప్రభాస్ సినిమాతో పోటీ పడకుండా క్రిస్మస్ హాలిడే సీజన్‌ను టార్గెట్ చేస్తే –క్రిస్మస్‌తోపాటు న్యూ ఇయర్ సెలవులు కలిసొచ్చి లాంగ్ రన్‌కు అనుకూలంగా ఉంటుందని ట్రేడ్ వర్గాల విశ్లేషణ. బాలయ్య కూడా సంక్రాంతి రద్దీలో కాకుండా డిసెంబర్‌లోనే విడుదల జరగాలని కోరుకుంటున్నారని, అందుకు తగ్గట్టుగా షూటింగ్‌ను వేగవంతం చేయాలని టీమ్‌కు సూచించారని సమాచారం. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తుండగా, థమన్ సంగీతం అందిస్తున్నారు. గోపీచంద్ మార్క్ యాక్షన్, బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్, హై వోల్టేజ్ ఎలివేషన్లు ప్రధాన ఆకర్షణ కానున్నాయి. అధికారిక ప్రకటన వస్తే,ఈ క్రిస్మస్‌కు నందమూరి అభిమానులకు పండుగే!

## 'వారణాసి'కి హాలీవుడ్ అడ్డుగోడ?



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న చిత్రాన్ని అక్టోబర్‌నాటికి పూర్తి చేయాలని టీమ్ టార్గెట్ పెట్టుకుంది. అయితే ఈ గ్లోబల్ రిలీజ్ ప్లాన్‌కు హాలీవుడ్ నుంచి ఊహించని సవాలు ఎదురవుతోంది. రాజమౌళి ఈ చిత్రాన్ని ఐమ్యాక్స్, ప్రీమియం లార్జ్ ఫార్మాట్ స్క్రీన్లను దృష్టిలో పెట్టుకుని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. కానీ సరిగ్గా 'వారణాసి' విడుదలయ్యే సమయానికి హాలీవుడ్ భారీ చిత్రం 'గాడ్జిల్లా వర్సెస్ కాంగ్: సూపర్‌నోవా' థియేటర్లలో రన్ అవుతుంటుంది.

అదే విండోలో మరో క్రేజీ హాలీవుడ్ ప్రాజెక్ట్ కూడా రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హాలీవుడ్ స్టూడియోలు ఐమ్యాక్స్ వంటి ప్రీమియం స్క్రీన్లను నెలల ముందుగానే బ్లాక్ చేసుకోవడం ఆనవాయితీ. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో మన ఇండియన్ చిత్రానికి ప్రీమియం స్క్రీన్ల కేటాయింపు ఎంత మేరకు దక్కుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే 'ఆర్ఆర్ఆర్'తో అమెరికా మార్కెట్‌ను షేక్ చేసి, ఆస్కార్ వేదికపై భారత కీర్తి పతాకను ఎగురవేసిన రాజమౌళి బ్రాండ్ వాల్యూ అంతర్జాతీయంగా ఏమాత్రం తక్కువ కాదు. ఆ ట్రాక్ రికార్డే 'వారణాసి'కి బలం కానుంది. మరి ఈ ఇంటర్నేషనల్ క్లాష్‌ను జక్కన్న ఎలా ఛేదిస్తారో, గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద ఏ వ్యూహం అమలు చేస్తారో చూడాలి.

## లండన్‌లో 'రాగిణి' గర్జన

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా లీడ్ రోల్‌లో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ 'రాగిణి-3' షూటింగ్ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం లండన్‌లో చిత్రీకరణ శరవేగంగా సాగుతుండగా, 2027లో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బాలీవుడ్‌లో సూపర్‌హిట్ అయిన 'రాగిణి' హారర్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా వస్తున్న చిత్రానికి శశాంక ఘోష్ దర్శకత్వం వహిస్తున్నారు. విశేషమేమిటంటే –తమన్నా తన కెరీర్‌లోనే అత్యంత బోల్డ్, గ్లామరస్ పాత్రలో ఈ సినిమాలో కనిపించనుంది. మరోవైపు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తుండటం మరో ఆకర్షణ. గత కొన్నేళ్లుగా తమన్నా కెరీర్ గ్రాఫ్ చూస్తే సౌత్ సినిమాలకే పరిమితం కాకుండా హిందీ వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులతో బాలీవుడ్ ఆడియెన్స్‌కు మరింత చేరువైంది. అదే సమయంలో తెలుగు, తమిళ కమర్షియల్ చిత్రాలను బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతోంది. ముఖ్యంగా 'జైలర్'లోని "కావాలా" సాంగ్ దేశవ్యాప్తంగా చార్ట్‌బస్టర్‌గా నిలవడంతో, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ అప్పియరెన్స్‌లకు తమన్నానే ప్రైమ్ ఛాయిస్‌గా మారిపోయింది. డిజిటల్ స్పేస్‌లోనూ గ్లామర్ డోస్ పెంచుతూ సంచలనం సృష్టిస్తున్న ఈ భామ – 'రాగిణి-3'లో గ్లామర్, నటన రెండింటినీ మిక్స్ చేసి హారర్ ఫ్యాన్స్‌కు వినోద విందు అందించనుందని టాక్ వినిపిస్తోంది.



## 'ఒడిస్సీ'కి క్రూయిజ్ సలాం

దర్శక మేధావి క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన మెగా ఎపిక్ 'ది ఒడిస్సీ' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సంచలనం సృష్టిస్తోంది. హోమర్ రాసిన 2,700 ఏళ్ల నాటి ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించిన ఈ చిత్రం, మన దేశంలోనూ పాన్ ఇండియా స్థాయిలో విడుదలై విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. విమర్శకుల నుంచి ఘనమైన స్పందన లభించగా, రొటెన్ టొమాటోస్‌లో నోలన్ కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్ సాధించిన చిత్రంగా 'ఒడిస్సీ' నిలిచింది. పూర్తిగా ఐమ్యాక్స్ 70ఎంఎం కెమెరాలతో చిత్రీకరించిన తొలి సినిమాగా కూడా ఇది చరిత్ర సృష్టించింది. ఇక తాజాగా హాలీవుడ్ సూపర్‌స్టార్ టామ్ క్రూయిజ్ ఈ సినిమా చూసి ఫిదా అయిపోయారు. ఐమ్యాక్స్ థియేటర్ ముందు టికెట్ పట్టుకుని దిగిన ఫొటోను షేర్ చేస్తూ –నోలన్, నిర్మాత ఎమ్మా థామస్‌తోపాటు నటీనటులు, సాంకేతిక నిపుణులందరి పనితనం అద్భుతమని, థియేటర్‌లో ఒక అమేజింగ్ రాత్రిని అందించినందుకు ధన్యవాదాలని, మళ్లీ చూడాలని ఉందని పోస్ట్ చేశారు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌కు పెద్ద ప్రచారకర్తగా పేరున్న క్రూయిజ్ ఇచ్చిన ఈ సర్టిఫికెట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అటు నోలన్, ఇటు క్రూయిజ్ – ఇద్దరూ బిగ్ స్క్రీన్ సినిమాకు బ్రాండ్ అంబాసిడర్ల వంటి వారు కావడంతో, ఈ ప్రశంసలకు ప్రత్యేక విలువ ఏర్పడింది. మరోవైపు క్రూయిజ్ తన తదుపరి చిత్రం ట్రైలర్‌తో ఇటీవలే అభిమానులను ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే.



## తండ్రి బాటలో తనయుడు?

తమిళ స్టార్ హీరో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ త్వరలో 'సిగ్మా' చిత్రంతో దర్శకుడిగా పరిచయం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన హీరోగా కూడా ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ వార్తలు చక్కర్లు కొట్టడంతో, స్వయంగా సంజయే క్లారిటీ ఇచ్చారు. "సినిమాల్లోకి రావాలనుకున్నప్పుడు ఇంట్లో అందరూ సానుకూలంగా స్పందించారు. వారి ప్రోత్సాహమే నాకు కొండంత బలం. 'సిగ్మా' ప్రారంభమైనప్పుడు విజయ్ సేతుపతితోపాటు ఎంతోమంది సినీ ప్రముఖులు ఆశీర్వదించి శుభాకాంక్షలు చెప్పారు. అదే ఉత్సాహంతో ముందుకు సాగుతున్నా" అని చెప్పుకొచ్చారు. గతంలో వచ్చిన ఓ యాక్టింగ్ ఆఫర్ గురించి ఆసక్తికర విషయం పంచుకున్నారు. "ఆ సమయంలో నేను కెనడాలో ఫిల్మ్ మేకింగ్ కోర్సు చేస్తున్నా. నాకంటే ఆ పాత్రకు బాగా సరిపోయే మరొకరిని తీసుకోవాలని నేనే సూచించా" అని వెల్లడించారు. అయితే 'సిగ్మా' సెట్స్‌లో దర్శకుడిగా నటీనటులకు సీన్లు వివరిస్తున్నప్పుడు తనలోనూ ఒక నటుడు ఉన్నాడనిపించిందని ఒప్పుకున్నారు. "ప్రస్తుతం నా దృష్టి మొత్తం ఈ సినిమాపైనే. ఇది విడుదలైన తర్వాతే –నటన వైపు వెళ్లాలా, దర్శకుడిగానే కొనసాగాలా అనేది ఆలోచిస్తా" అని తేల్చిచెప్పారు. తండ్రి విజయ్ రాజకీయాల బాట పట్టిన వేళ, తనయుడు సినీ రంగంలో ఏ మలుపు తీసుకుంటాడన్నది ఇప్పుడు కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.

